నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు : 12
PAGES



ఆదిలాబాద్‌లో ప్రజా ఆశీర్వాద యాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న



ఇచ్చోడలో సీఎం కేసీఆర్ ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అభ్యర్థి అనిల్ జాదవ్, మాజీ ఎంపీ నగేశ్





ఆదిలాబాద్‌లో ముస్తాబైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

..6లో..

# ప్రజానేత.. ప్రచార యాత్ర..

## నేడు ఆదిలాబాద్ జిల్లాకు గులాబీ బాస్ కేసీఆర్

**ప్రజా హృదయనేత, ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్** ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(గురువారం) ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న 'ప్రజా ఆశీర్వాద యాత్ర'లో పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకొని.. డైట్ కళాశాల మైదానంలో నిర్వహించే సభలో పాల్గొంటారు. అనంతరం బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండలంలో నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి సభ కోసం అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్ సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గాల్లోని మండలాల నుంచి జనం తండోపతండలుగా తరలిరానుండగా.. వీధులు, కూడళ్లు కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. *- ఆదిలాబాద్, నవంబర్ 15(నమస్తే తెలంగాణ)*

- ఆదిలాబాద్, ఇచ్చోడలలో 'ప్రజా ఆశీర్వాద యాత్ర'లు
- రెండు నియోజకవర్గాల నుంచి భారీగా తరలిరానున్న జనం
- ఏర్పాట్లను పరిశీలించిన అభ్యర్థులు రామన్న, అనిల్ జాదవ్
- కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలమయమైన కూడళ్లు, వీధులు



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చెన్నూర్ నాయకులతో విప్ బాల్క సుమన్



**అవ్వా మనది కారు గుర్తు :** జైనూర్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



పాతమంచిర్యాలలో మహిళను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



తాండూర్ : హోటల్‌లో టీ చేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

# గడప గడపకూ గులాబీ సేన

..12లో

## నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం

- పల్లెలు, పట్టణాల్లో ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- అడుగడుగునా అనూహ్య స్పందన
- భారీగా చేరికలు

**ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని** నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది. అభ్యర్థులు పల్లెలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. గడప గడపకూ వెళ్లి సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు సాధించిన ప్రగతిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే.. మోసపోవడమేనని, కండ్లముందున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరుతున్నారు. బుధవారం పలుచోట్ల సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో గులాబీ నాయకులు, కార్యకర్తలు, జోరుగా ర్యాలీలు తీశారు. ఇక కాంగ్రెస్, బీజేపీల నుంచి చేరికల జోరు కొనసాగుతుండగా, కారు గెలుపు ఖాయమైందన్న ధీమా వ్యక్తమవుతున్నది.

*- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)*



**నా బలగం :** పెంచికల్‌పేట్‌లో ప్రజలతో కలిసి ర్యాలీగా వస్తున్న సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్ప



రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు చేస్తున్న చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

## వివేక్, కుటుంబ సభ్యుల కంపెనీలపై నిఘా పెట్టాలి

- వారి సంస్థల నుంచి వ్యాపారులకు నగదు బదిలీ చేస్తున్నరు
- చెన్నూర్‌లో ఎన్నికల కోసం విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నరు
- నేతలను అడ్డంగా కొనుగోలు చేస్తున్నరు
- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు విప్ బాల్క సుమన్ ఫిర్యాదు

..2లో

## ఎన్నికల బరిలో 134 మంది

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వచ్చిన నామినేషన్లు 211
- తిరస్కరించినవి 42, ఉప సంహరించుకున్నవి 35..

..10లో